మంగళవారం, తెలంగాణ
09 సెప్టెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



# కుల రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు

**గిరిజనులపై కుట్రలు చేస్తే**

**చూస్తూ ఊరుకోం**

**ఎల్‌హెచ్‌పిఎస్ నగారా భేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్**



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 08(నినాదం):** కులాల మధ్య చిచ్చు పెడుతూ కుల రాజకీయాలు చేస్తున్న తెల్లం వెంకట్రావు,సోయం బాబురావు లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ కు ఎల్ హెచ్ పి నంగారభేరి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు,సోయం బాబురావులను కుల రాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడపడానికే కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఎల్ హెచ్ పి ఎస్ నంగారభేరి మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రామ్మూర్తి నాయక్ అన్నారు.సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో భూక్య సుధాకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి లంబాడ హక్కుల పోరాట సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య గొవడలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు,సోయం బాబురావులను వెంటనే పార్టీ నుండి తొలగించాలన్నారు.సోయిలేని బాబురావు నీవు ఎప్పుడైన రాజ్యాంగం చదివినావా,చదివి ఉంటే ఇలా కులాల మధ్య చిచ్చు పెట్టరన్నారు.సొంత రాజకీయ లాభాల కోసం అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.మా వేషధారణ,భాషా యాస, సంప్రదాయాలను చూసి అనేక పోరాటాలు చేసిన తర్వాత గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించారన్నారు.ఏ ప్రభుత్వమైన ఏ కులానికైన రిజర్వేషన్ కావాలంటే ఇచ్చే విధంగా సహకరిస్తుంది తప్పా ఉన్న రిజర్వేషన్లను తొలగించారని అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందంటే అది కేవలం లంబాడీల వల్లనే అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు.లంబాడీ జాతీపై ప్రేమ ఉంటే తక్షణమే వారిని పార్టీ నుండి తొలగించాలని,లేనిపక్షంలో సంఘం కార్యచరణ ప్రకటిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య సూక్యానాయక్,సురేష్ నాయక్,సోమ్లా నాయక్,లచ్చిరాం నాయక్,హరి నాయక్,సంధ్యా నాయక్,దామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 8 (నినాదం):** సూర్యాపేట పట్టణంలోని స్పందన డిగ్రీ కళాశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . కళాశాల ప్రిన్సిపల్ , బి సైదారావు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా తన జీవిత ప్రయాణం ప్రారంభించి దేశ రాష్ట్రపతిగా సేవలందించిన తుదిశ్వాస వరకు ఉపాధ్యాయునిగా కొనసాగారని అన్నారు. అనంతరం విద్యార్థులు తమ అధ్యాపకులను శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ధనుంజన చారి, మల్లేష్ సైదిరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేలిన సిలిండర్ : ఇల్లు పూర్తిగా దగ్ధం

**రూ.ఆరు లక్షల ఆస్తి నష్టం**

**రూ.50 వేలు ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 8(నినాదం):** మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్ గ్రామంలో సోమవారం కొప్పి శెట్టి సత్తిబాబు ఇంట్లో గ్యాస్ సిలిండర్ పెద్ద శబ్దంతో పేలిపోయి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సిలిండర్ పేలి వస్తువులు, బంగారం, వెండి, దుస్తులు, బియ్యం, గడ్డివాము, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయి బూడిదయింది. సుమారు 6 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని బాధితుడు సత్తిబాబు తెలిపారు. రోజువారి కూలీ చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సత్తిబాబు మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఇల్లు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలాన్ని శ్రీనివాస్ నగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెంకటరమణ చౌదరి ( బాబి) సందర్శించారు. సత్తిబాబు కు ఉండడానికి నీడ తింటానికి తిండి లేదు అన్న విషయం తెలుసుకొని తాను స్వయంగా రూ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తిబాబు పేద కుటుంబానికి చెందిన వాడని రోజువారి కూలి చేసుకొని జీవనం సాగిస్తున్నాడని, ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని, సుమారు 6 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అధికారులు సత్తిబాబుకు ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 8 (నినాదం):** మిర్యాలగూడ లైట్ మోటార్ వెహికల్స్. ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు. సీనియర్ డ్రైవర్ ఏ డి ఆర్. బాబాయ్ గత నెల 24న మృతి చెందారు. సంఘం గౌరవ అధ్యక్షులు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ పిలుపుమేరకు. సభ్యులు సేకరించిన 20,600 రూపాయలను సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న సభ్యులకు సంఘ నాయకులు అండగా ఉండాలన్నారు. సభ్యులు ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు షేక్. సయ్యద్, అస్గర్ అలీ, పాషా, షఫీ చోటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను 200 రోజులకు పెంచాలి

**బంటు వెంకటేశ్వర్లు**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 8 (నినాదం):** ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘమైన వ్యవసాయక కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో సురేష్ మెమోరడం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసే ప్రయత్నం కొనసాగిస్తుందని వారన్నారు గతంలో గ్రామాలలో పనులు లేక అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసినటువంటి సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ కార్మికులకు పని కల్పించాలని ఈ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది . ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలికి రోజుకు 500 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏ. రామలింగం, పి ఉదయ్ కుమార్, బిల్లా కనకయ్య ఎండి సయ్యద్ వి ఎంకన్న డి లింగ నాయక్, డి దుర్గమ్మ,వై పద్మ,డి శాంతి, ఎస్కే షమీ, జగన్డి, బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో ఎంపీడీవో సమావేశం



**మునుగోడు, సెప్టెంబర్ 8 (నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం మునుగోడు నందు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్ కు సంబంధించిన పోలింగ్ స్టేషన్ వివరాలు మరియు ఓటర్ల జాబితా వివరాల గురించి ఎంపీడీవో యుగంధర్ రెడ్డి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షుల తో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నందు సమావేశం నిర్వహించడం జరిగింది.

## ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు







**మునుగోడు, సెప్టెంబర్ 8(నినాదం):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా, ఎంపీపీ ఎస్ మునుగోడు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన (1999-2000) సంవత్సరం 5వ తరగతి పూర్వ విద్యార్థులు. పూర్వ విద్యార్థులు అంటే జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల పదోవ తరగతి విద్యార్థులు మాత్రమే గుర్తుకు వచ్చే ఈ రోజుల్లో, చిన్న బడి పాఠశాలలో చదివిన 5వ తరగతి బ్యాచ్ విద్యార్థులు గుర్తుకు వచ్చేలా చేస్తున్న ఎంపీపీ ఎస్ మునుగోడు ఉపాధ్యాయుల పని తీరును, హెడ్మాస్టర్ సుంకరి బిక్షం గౌడ్ కమిట్మెంట్ ను గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా, సోమవారం ప్రార్థనా సమయం లో జిల్లా ఉత్తమ అవార్డ్ పొందిన శ్రీమతి వి.అపర్ణ ను సన్మానిస్తూ వారితో పాటు పనిచేస్తున్న, ఉపాధ్యాయులందరిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు. రెడ్డిమల్ల వెంకటేష్, దుబ్బ పురుషోత్తం, కంచర్ల సందీప్, రెవల్లి భగవంతు, పందుల నరసింహా, పందుల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన గ్రామ పరిపాలన అధికారులు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 8(నినాదం):** మిర్యాలగూడ తహసీల్దార్ పరిధిలో 15 క్లస్టర్లకు 16మంది గ్రామపరిపాలన అధికారులు సోమవారం తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ సమక్షంలో విధుల్లో చేరారు. మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాతిలు, 24 రెవిన్యూ గ్రామాలు ఉండగా వాటిని 15 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి గ్రామ పాలన అధికారులను నియమించామని తహసీల్దార్ తెలిపారు. క్లస్టర్ లోని గ్రామాల్లో భూ భారతి తదితర సమస్యలను జిపిఓల ద్వారా పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. విధుల్లో చేరిన జిపిఓలకు తహసీల్దార్ సురేష్ కుమార్ దిశానిర్దేశం చేశారు. వ్యవస్థకు గౌరవం తెచ్చేలా పని చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ఎం.ఎ. మతీన్, ఆర్ఐలు టీ. రామకృష్ణ, కృష్ణయ్యలున్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి



**కోదాడ, సెప్టెంబర్ 8(నినాదం):** ఎంపిటిసి, జడ్పిటిసి ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలని తాసిల్దార్ హిమబిందు వివిధ పార్టీల నాయకులను కోరారు.సోమవారం ఓటర్ల జాబితా అభ్యంతరాలపై వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంపీటీసీ జడ్పిటిసి ముసాయిదా ఓటర్ల జాబితా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించినట్లు గా తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. తుది జాబితాను ఈనెల 10వ తారీఖున ప్రచురిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి, నాయకులు భానోత్ బాబు నాయక్, సతీష్, శ్రీనివాస్ నాయక్, ఏడుకొండలు ,వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ బహుజన బతుకమ్మ కరపత్రాలు ఆవిష్కరణ



**మునుగోడు సెప్టెంబర్ 8 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం.నాంపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి ఆధ్వర్యంలో, తెలంగాణ బహుజన బతుకమ్మ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు తెలగమల్ల లింగయ్య కరపత్రాన్ని విడుదల చేశారు. తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు. కోరే సాయిరాం మాట్లాడుతూ, ఈనెల 24వ తేదీన, నాంపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ బహుజన బతుకమ్మ నిర్వహించడం జరుగుతుందని.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,బహుజన బతుకమ్మ రథసారథి విమలక్క పాల్గొంటున్నారు. బహుజన బతుకమ్మ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి విజ్ఞప్తి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్య, రెడ్డి మల్ల రాములు, గిరి స్వామి, జెట్టగోని శ్రీశైలం,కాశమల్ల జంగయ్య, బాణాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాధాన్‌ను సన్మానించిన గణపతి ఉత్సవ కమిటీ



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8(నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల దగ్గర ప్రతిష్టించిన మహా గణపతి లడ్డును వేలం పాటలో రూ. 8లక్షలకు దక్కిచుకున్న సమాదాన్ ను సోమవారం పట్టణ గణపతి ఉత్సహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పట్టణ గణపతి ఉత్సహ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లంపల్లి నగేష్,గట్టు వెంకన్న లు మాట్లాడుతూ సమాదాన్ అనే వ్యక్తి ఇప్పటి వరకు గణపతి విగ్రహాల దగ్గర నిర్వహించిన వేలం పాటల్లో 16 సార్లు లడ్డును దక్కించుకుని తన భక్తి భావాన్ని చాటుకున్నారని వారు కొనియాడారు.వనపర్తి పట్టణంలో మొదటి సారిగా పాలిటెక్నిక్ కళాశాల దగ్గర 21 అడుగుల భారీ గణనాథున్ని విగ్రహన్ని ప్రతిష్టించడం జరిగిందన్నారు.వినాయకుని విగ్రహం దగ్గర నిష్టతతో 11 రోజల పాటు గణపతి హోమం, గోమాత హోమం చేశామన్నారు.పట్టణంలోని భక్తులు, ప్రజలు విఘ్నేశ్వరుని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారని వారు చెప్పారు. మహా గణపతి నిమజ్జనంకు ముందు 31 కిలోల లడ్డును వేలం వేశామని వారు తెలిపారు.చాల మంది భక్తులు వేలం పాటలో లడ్డును దక్కించుకునేందుకు పోటీ పడ్డారని వారు వివరించారు.వేలం పాటలో గట్టు శశి రూ. 7లక్షల 50 వేల వరకు లడ్డు వేలం పాటలో పోటీ పడ్డారని వారు వెల్లడించారు.అయితే సమాదాన్ రూ. 8 లక్షల 1,116లు పాడి గణపతి లడ్డు దక్కించుకున్నారని వారు చెప్పారు. గణపతి నాథునిపై సమాదాన్ కు ఉన్న భక్తిని కొనియాడుతూ అతని ఇంటికి వెళ్లి భార్యభర్తలను శాలువాతో సన్మానించి పూల మాలలతో సత్కరించామని వారు చెప్పారు.సమాదాన్ కుటుంబం అష్టఐశ్వర్యలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎల్లప్పుడు ఆ గణపతి దేవుని ఆశీర్వాదం ఉంటుందని భావిస్తున్నామని వారు చెప్పారు. ఇదే భక్తి భావాన్ని సమాధాన్ కొనసాగించాలని, అందుకు భగవంతుని కృప ఉండాలని వారు తెలిపారు.గణపతి నిమజ్జనోత్సవంలో పాల్గొన్న వారందరికి పట్టణ గణపతి ఉత్సహ కమిటీ తరుపున వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో గణపతి ఉత్సహ కమిటీ సభ్యులు ఆర్.బి రవిసాగర్, వెంకటేశ్, ఉప్పల బాస్కర్, కమతం చెన్నయ్య, రాము, నరేష్, శ్రీ కాంత్, శరత్, సంగార్కార్, శివ, బాల ప్రతాప్ తదితరులు ఉన్నారు

## ఆధార్ కార్డుకు ఒక యూరియా బస్తా..

**రైతులకు తీరని యూరియా కొరత**



**నూతనకల్, సెప్టెంబర్ 8 (నినాదం):** రైతులకు రోజురోజుకు యూరియా కష్టాలు పెరుగుతున్నాయి.మండల కేంద్రంలోని సోమవారం గ్రోమోర్ కు బస్తాలు రాగా.రైతులు పెద్ద ఎత్తున రావడంతో గందరగోళం పరిస్థితిలో అధికారులు రైతులకు టోకెన్లు కల్పించి స్థానిక పోలీస్ ఠాణా ప్రక్కన రైతులు టోకెన్ల కొరకు వరుసలో నిలబడి తీసుకున్నారు.అయినా కొందరికి యూరియా లభించలేదని వారికిచ్చాకే కొత్త వాళ్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా





**చింతపల్లి, సెప్టెంబర్ 8 (నినాదం):** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రతి వ్యవసాయ కూలికి ఏడాదిలో 200 రోజులు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని, పెన్షన్లు వెంటనే పెంచాలని, డిమాండ్ చేస్తూ మెమొరండం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిద్ అంజల్ రావు, గుండ్లపల్లి ఇద్ది రాములు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పనిచేస్తే గుర్తింపు



**చింతపల్లి,సెప్టెంబర్ 8(నినాదం):** క్రమశిక్షణతో పనిచేసిన ప్రతి ఉపాధ్యాయునికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని తీదేడు గ్రామ హైస్కూల్లో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న ఆంగ్ల బోధకురాలు, సి. హెచ్ .పద్మ ను సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలు పద్మ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ మొరుపోజు రాజేశ్వరి,ఉపాధ్యాయులు, శ్రీరాములు, పద్మ,వాసుదేవారెడ్డి, శ్రీరాములు, దేవకుమార్, రాంరెడ్డి,విష్ణుకాంత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం



**కోదాడ, సెప్టెంబర్ 7 (నినాదం):** మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి రాపోలు నర్యానారాయణ తెలిపారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో పోరుబాటలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి మండల తాసిల్దార్ హిమబిందుకు సోమవారం కు వినతి పత్రం అందజేశారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు కోకోలలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. మురుగునీరు డ్రైనేజీ కాలువలో చెత్తను తొలగించాలని అన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ గ్రామ శాఖ కార్యదర్శి సాది కోటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు జుట్టుకొండ వీరయ్య గోపతి బిక్షమయ్య, చిన్న వెంకటేశ్వర్లు, శ్రీను, కబీర్దాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, తెలంగాణ
9 సెప్టెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మత్తు పదార్థాలను నిరోధించడంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి..

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ .. ఎడ్యుకేషనల్ హబ్ గా పటాన్చెరు..

భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులది: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**పఠాన్ చెరు. సెప్టెంబర్. 08.( నినాదం):** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన అభినంది..పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..
ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లా డుతూ..తన తండ్రి ఒక ఉపాధ్యాయుడని.. సమాజంలో ఒక విద్యార్థి పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రశంసించారు.ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తు మదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. పటా న్చెరు నియోజకవర్గంలో ప్రతినెల సైబర్‌క్రైమ్‌లు ఎక్కువ సంఖ్యలో నమోదు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకుల ఓటీపీలు, డిజిటల్ అరెస్టులు, స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాలు లక్షల రూపాయలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరైనా ఇలాంటి పేర్లతో ఫోన్లు చేస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠ శాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కు టుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తు న్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పటాన్చెరులో పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపా రు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు..ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు.
విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని, క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.
సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించిన విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు పారితోషకాన్ని అందించి అభి నందించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, మాజీ జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్,, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్, ఎంఈఓ లు రాథోడ్, నాగేశ్వర రావు నాయక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక సమస్య పరిష్కారానికి అమరణ నిరాహార దీక్షకు సిద్ధం

కమిషనర్ సాబేర్ అలీ తో స్టాండింగ్ కమిటీ సమీక్ష.







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ వ్యవస్థాపకులు, మాజీ ఉపసర్పంచ్ చల్లా సుధీర్ రెడ్డి అధ్వర్యంలో పార్టీలకతీతంగా ప్రగతినగర్ ప్రధాన సమస్యలపై కమిషనర్ ఎండీ సాబెర్ అలీతో స్టాండింగ్ కమిటీ సమక్షంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రగతినగర్ ప్రధాన సమస్య శ్మశాన వాటిక, అంబీర్ చెరువు ఆక్రమణలు, బతుకమ్మ ఘాట్ అభివృద్ధి అంశాలపై చర్చించారు. గత 30 సంవత్సరాలుగా స్మశానవాటికను ఉపయోగిస్తున్నామని స్మశానవాటికను అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కమిషనర్‌ను అభ్యర్థించారు. స్మశాన వాటిక సమస్య పరిష్కారం కోసం అవసరమైతే అమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్మశాన వాటిక సమస్య పరిష్కరించడానికి కమిషనర్ అధ్వర్యంలో స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బతుకమ్మ ఘాట్ లో బతుకమ్మ విగ్రహం ఏర్పాటుతోపాటు బతుకమ్మ ఉత్సవాల సమయంలో అక్కడికి వచ్చే ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. (టాయిలెట్లు , స్టేజ్)బతుకమ్మఘాట్ ను అద్దెకు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నారు. వర్షాకాలంలో అత్యవసర బృందాల ఏర్పాటు, వినాయక చవితికి సౌకర్యాలు కల్పించి విజయవంతం చేసినందుకు కమీషనర్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు చిట్ల దివాకర్ , చల్లా ఇంద్రజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి అరవింద్ నాయుడు, తులసి దాస్, సిపిఎం పార్టీ నుండి వెంకటరాజ్యం, బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఉప్పు జస్వంత్, మాజీ ఆల్విన్ ఉద్యోగుల సంఘం నుండి రమేష్, నబి, సీనియర్ సిటిజన్లు నుండి కామయ్య లింగ మూర్తి , ఆలయ కమిటీ నుండి యు.ధనరాజ్ , కె రాములు, యాదగిరి గౌడ్, నరసింహ రాజు,వీర్ భగత్ సేవక్ శ్రీకాంత్ రెడ్డి , యువజన సంఘాల నుండి విష్ణు, ఆల్విన్ మాజీ ఉద్యోగులు, ప్రగతినగర్ ప్రజలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి: నడికుడె బాలన్నగౌడ్

**చేవెళ్ల సెప్టెంబర్ 08(నినాదం):** యువత ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగుతూ స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అంతారం గ్రామస్థుడు నడికుడె బాలన్నగౌడ్ అన్నారు. చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామ రెవెన్యూలోని చిట్టంపల్లి గేట్ సమీపంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి డిస్పోసల్, లేడీస్ ఎంపోరియం షాప్ ను బాలన్నగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలన్నగౌడ్ మాట్లాడుతూ...



వ్యాపార రంగంగంలో స్వయం ఉపాధితో పాటు

ఆర్థిక ఎదుగుదలకు అవకాశం ఉంటుందని, వ్యాపార రంగంలో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం షాపు నిర్వాహకుడు బకాపురం రామస్వామిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, గ్రామస్థులు ఆర్.అంజన్న, సీహెచ్.సుధాకర్, సంజయ్య గౌడ్, సత్యనారాయణ, మాణిక్యం, సీహెచ్. రాము, ఈ.నర్సింలు, మాజీ వార్డు సభ్యుడు ఆంజనేయులు గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బోనస్ రాలే.. యూరియా అందట్లే!... అప్పుల ఊబిలోకి రైతులు

**కోదాడ (నినాదం):** పాలకులు ఎన్ని చెప్పినా రైతన్నకు ఏఏటికాయేడు కష్టాలు పెరుగుతూనే ఉన్నాయి తప్ప తరగడం లేదు. ఈఏడు యాసంగిలో అమ్ముకున్న ధాన్యానికి చాలామంది రైతులకు నేటికీ బోనస్ రాలేదు. రైతాంగానికి సరిపడా యూరియా అందడం లేదు. వెరసి రోజు రోజుకి కష్టాల, అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నాడు. సూర్యాపేట జిల్లాలో వేలాది మంది రైతులు యాసంగిలో వరి ధాన్యాన్ని ఐకెపి, సొసైటీల ద్వారా అమ్ముకున్న రైతాంగానికి ప్రభుత్వం ఇస్తానన్న క్వింటాలకు 5 వందల బోనస్ రాలేదని వాపోతున్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వానాకాలం సీజన్లో దొడ్డురకం, సన్న రకం కలిపి మొత్తం 2.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే...లక్షా 81వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దానికి సంబంధించి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ప్రకారం రూ.59కోట్లు



చెల్లించాల్సి ఉంది. కాగా ఇప్పటి వరకు రూ.31కోట్లు చెల్లించగా, ఇంకా సుమారుగా రూ.28కోట్లు పెండింగ్లో ఉన్నాయి.దాన్ని అమ్ముకొని మూడు నెలలు గడిచిన నేటికీ బోనస్ రాకపోవడంతో రైతాంగం నిరాశతో ఉన్నారు. బోనస్ విషయం ఇలా ఉంటే, యూరియా లేక ఇంటిళ్లపాది సొసైటీల ముందు పడిగాపులు కాస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా సరిపడా అందించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చెబుతుంది. రైతు సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు రైతుల తరఫున యూరియా అందించాలని అనే ఆందోళనలు, పోరాటాలుచేస్తున్నారు. పాలకులు వ్యవసాయ సీజనికి ముందే సరిపడా ఎరువులు, విత్తనాలు, యూరియా అందుబాటులో ఉంచుతామని మాటలు చెప్పి, ఆచరణలో పెట్టకపోవడం ఎంతవరకు సభభని రైతులు ప్రశ్నిస్తున్నారు. అదును ప్రకారం వెయ్యక పోతే దిగుబడి యూరియా తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రైతాంగానికి రావాల్సిన బోనస్ విడుదల చేయాలని, యూరియా సరిపడా అందించాలని రైతులు కోరుతున్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలి శాఘంరెడ్డి జగన్మోహన్రెడ్డి చౌటపల్లి అనిత్యం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా రైతులకు వేసంగిలో అమ్ముకున్న ధాన్యానికి జిల్లాలో వేలాది మంది రైతులకు వెంటనే బోనస్ విడుదల చేయాలని, ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## తప్పులు లేని ఎలెక్టోరల్ జాబితాకు సహకరించాలి

### అదనపు కలెక్టర్ యాదయ్య విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** త్వరలో జరుగబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ, సాధారణ ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని ఎలక్టోరల్ జాబితా రూపొందించేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వ హించారు.త్వరలో జరుగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సెప్టెంబర్ 6న ముసాయిదా ఎలెక్టోరల్‌రోల్ ప్రకటించడం జరిగిందని, ఓటరు జాబితాను అన్ని గ్రామపంచాయతీల్లో అందుబాటులో ఉంచడం జరి గిందని చెప్పారు. సెప్టెంబర్ 6 నుం డి 8 వరకు ప్రక టించిన ఎలెక్టోరల్ రోల్‌పై అభ్యంతరాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం కల్పించడం జరిగిందని,రాజకీయపార్టీలు తాము పరిశీలించిన ఓ టరు జాబితాలో కానీ, నిర్దేశించిన పోలింగ్‌కేంద్రాలు, లొకేషన్లలో అభ్యం తరాలు ఉంటే తెలుపాలని కోరారు. సెప్టెంబర్ 9న ఫిర్యాదులు పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు.
వనపర్తి జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వ హణకు ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 3,82, 295 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 1,90,068 ఓటర్లు కాగా మహిళలు 1,92,223, ఇతరులు 4మంది ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో 133 మంది ఎంపీటీసీ లు, 15 మంది జడ్పీటీసీలను ఎన్ను కోవడం జరుగుతుందని, ఇందుకోసం 268 గ్రామపంచాయతీలు, 2,436 వార్డులు, 283లొకేషన్లలో 657 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయ నున్నట్లు తెలియజే శారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వ హించేం దుకు ప్రతిపాదనలు పంపించడం జరిగింద న్నారు. మొదటి విడతలో వనపర్తి నియోజకవర్గంలోని 8 మండలాలు, రెండవ విడతలో జిల్లాలోని మిగిలిన 7 మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతు న్నట్లు తెలిపారు. ఆర్డీఓ సుబ్రమ ణ్యం మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలో 1,370 మంది రెండు చోట్ల ఓట్లు ఉన్నవిగా గుర్తించడం జరిగిందని, అదేవిధంగా ఇప్పటి వరకు 800 వరకు చనిపోయిన వారిపేర్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణలోపు డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించి శుద్ధమైన ఎలెక్టోరల్ రోల్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.
సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తమకు ముందుగానే ఓటరు జాబితాఇవ్వాలని, అదేవిధంగా సమావేశం మినిట్స్ కాపీని అందజేయాలని కోరారు.జడ్పీ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ రామ మహేశ్వర్ రెడ్డి, రాజకీయ పా ర్టీల నుండి బీఆర్ఎస్ నుండి గట్టు యాదవ్, బిజెపి నుండి డి.నారాయణ, సిపిఎం నుండి ఎండి.జబ్బార్, ఎంఐఎం నుండి ఎండి.రహీం తదితరులు పాల్గొన్నారు.

## శివ మృతదేహానికి నివాళులు

**మునుగోడు సెప్టెంబర్ 8 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 14 వార్డులో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ అన్న పబ్బు శివ స్వర్గస్థులు అయినారు అట్టి విషయం తెలుసుకొని, వారి నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మునుగోడు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ గౌస్ ఖాన్, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, సందగల విజయ్ ,సతీష్ గౌడ్, బొడిగె అరుణ, బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లగౌడ్, బొంగు జంగయ్య గౌడ్, ధర్మకర్త వర్కాల వెన్నెల రవి గౌడ్, వీరమల్ల సత్తయ్య గౌడ్, వర్కాల రాము గౌడ్, తూర్పునూరి లింగస్వామి గౌడ్, వస్తాం గంగా రాములు తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల్ మండల కార్యాలయం మార్పు




అల్వాల్, సెప్టెంబర్ 8 (నినాదం) అల్వాల్ మండల తహసీల్దార్ కార్యాలయం ప్రస్తుతం ఉన్న భవనము నుండి ఫాదర్ బాలయ్య నగర్ లోని లయోలా స్కూల్ భవనం లోకి మార్చబడిందని తాసిల్దార్ ఎస్ రాములు తెలిపారు. అల్వాల్ మండల పరిధిలోని ప్రజలందరూ ఫాదర్ బాలయ్యనగర్ లో గల కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన అన్నారు.

# తెలంగాణ భాష, యాస-కాళోజీ

మన తెలంగాణా భాష అంటే ఓ అవ్వ చెవులకు ఊగులాడుతున్న గంటీల లెక్క. ఎన్ని జ్ఞానాలు నేర్చుకున్నా, మన ఊరి మట్టివాసన, మన యాసలోని మాధుర్యం మనసుకు తియ్యని తేనెలా అనిపిస్తది. ఈ భాష మన గుండెలో పులకరింతలు రేపే పాటలా, మన ఊరి చెలకల్లో పూసిన గునుగు పూల గుత్తిలెక్క గమ్మత్తుగా ఉంటది. తంగేడుపూలను తరిచిచూస్తే కలిగిన అనుభూతి నిస్తది. ఈ పరిమళానికి బతికించడానికి తెలంగాణా అక్షర సూరీడు మన కాళోజీ నారాయణ రావు గురించి ముందుగా మాట్లాడుకోవాలి. ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతినే తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుంటున్నాం.

ప్రపంచంలో యుద్ధమేఘాలు కమ్ముకుంటున్న విపత్కర సమయంలో ఓ అక్షరతూటా మడికొండలో పురుడు పోసుకుంది.ఆ తూటా ఎవరో కాదు మన కాళోజీ నారాయణ రావు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని ముందుండి నడిపించి,తెలంగాణ భాష,యాస, సంస్కృతి పట్ల హేళన చేసిన వారిని చెంప చెల్లుమనే విధంగా తెలంగాణ భాష సొగసులను ,అందాలను తన కవిత్వంలో గుభాళించాడు.ఏ భాషరా నీది ఏమి వేషమురా..ఈ భాష ఈ వేషమెవని కోసమురా..తెలుగు బిడ్డడవై తెలుగు రాదంచును..సిగ్గు లేక ఇంకా చెప్పుదెందుకురా?అన్య భాషలు నేర్చి ఆంధ్రము రాదంచు..సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా..?అని అన్య భాష వ్యామోహం ఉన్న అందరిని తూర్పారబట్టి,పరాయిభాషను,పరాయిభావాల్ని,పరాయి చేష్టల్ని మనమీద రుద్దిన పరాయి పాలనను ధనుమాడిన ధీశాలి మన కాళోజీ. తెలంగాణా ఉద్యమం ఆవశ్యకతను అందరికి అందేలా "ఆకలి మంటలు ఒకచోట %-% అన్నపు రాశులు ఒకచోట"అనే అక్షరాల పూదోటలో ఆనాటి కాలపు ప్రాంతీయ ఆర్థిక అసమానతలను వ్యక్తీకరించాడు.కాలానికి అతీతమైన కవి, ఒక శతాబ్దపు జీవన ప్రమాణంతో ప్రతిక్షణం పోరాటాన్ని శ్వాషించి, ఉద్యమాన్ని సాగించిన త్యాగధనులు కాళోజీ.రాజకీయ,సాంఘిక, చైతన్య కార్యక్రమాల సమాహారమై ఉద్యమాలకు ఊపిరులూదిన కాళోజీ తెలంగాణ తొలిపొద్దులా దయించాడు.ఆయనకవిత్వాలు,కథలు,నవలలు వర్తమాన పరిస్థితులను అద్దం పట్టించే ప్రతీకలను కలిగి ఉంటాయి. ఎక్కడ అన్యాయం, ఎక్కడ అనిచివేత, ఎక్కడ ఆకలి మంటలు ఉంటాయో అక్కడ కాళోజీ యొక్క కవిత్వం వినబడుతుంది అన్నంతగా జనంలోకి వెళ్ళిందంటే ఎంత గొప్ప కవిత్వం ఎంత గొప్ప భాషా భిమానం.కాళోజీ యొక్క ఎన్నో పద్యాలు, కవితలు, కవిత్వాలు,కథలు, నవలలు నేటి కవులకు,యువరచయితలకు,యువకులకు ఆదర్శంగా నిలిచాయనడంలో అతిశయోక్తి లేదు.విద్యకున్న ఔన్నత్యాన్ని సాధారణ ప్రజానీకానికి సులభంగా అర్థం కావడానికి "ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక "అని ఓకే ఒక వాక్యం నిజంగా ఎన్నో లక్షల మెదళ్లను కదిలించగలిగింది. తెలంగాణ ప్రజల యొక్క గొడవను తన గొడవగా మార్చుకొని సమాజ చైతన్యం కోసం అహర్నిశలు కృషిచేసిన కాళోజీ నారాయణరావు నిజంగా తెలంగాణకు, తెలంగాణ భాషకు,యాస పెద్ద దిక్కే.నేటి కాలపు రాజకీయ పరిస్థితులకు కూడా అనువర్తించే కవిత్వాన్ని ఆనాటి కాలంలోనే చిత్రీకరించిన గొప్ప కవి.'అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అన్యాయాన్ని ఎదిరించినప్పుడే నా గొడవకు ముక్తి ప్రాప్తి' అని ప్రజలను ఏకతాటిపై తీసుకురావడానికి తన కవిత్వానికి పదును పెట్టి,ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చి, పాలకుల పట్ల తప్పులను ఎత్తి చూపించే ప్రజాగలం కాళోజీ.. "నేను ప్రస్తుతాన్ని నిన్నటి స్వప్నాన్ని రేపటి జ్ఞాపకాన్ని" అని చెప్పుకునే జీవిత తత్వానికి నిదర్శనం కాళోజీ.పాషాన హృదయాలను సైతం కరిగించి, కదిలించే అక్షరాలను ఆయుధంగా మలచి తెలంగాణ యాసలో కవిత్వాలు రాసి ప్రజాకవిగా వెలుగులు పంచిన కాళోజీ కవితలు ప్రజల గుండెల్లో నిరంతరం మారుమోగుతనే ఉంటాయి. ఆంధ్ర మహాసభతో మొదలుపెట్టి తన ఉద్యమాన్ని తెలంగాణ యాసను భాషను బతికించడానికి గ్రంధాలయ ఉద్యమంగా మార్చగలిగిన స్ఫూర్తి ప్రధాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బైరాన్ పల్లి



ఘటనకు చలించి పోయిన కాళోజి కాలంబు రాగానే కాటేసి తీరాలి అని అక్షరాలను ఆయుధంగా రజాకారులపై సవాళ్లు విసిరాడు..."పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది"అన్న నినాదం జాతీయ ఉద్యమ స్ఫూర్తిని, మానవతా దృక్పథాన్ని, తన బాధ్యతను, ప్రజల యొక్క కర్తవ్యాన్ని కవిత్వీకరించాడు. అచంచల విశ్వాసంతో తెలంగాణ భాషా పట్ల,తెలుగు భాషా పట్ల తన యొక్కగౌరవాన్ని, ప్రేమను ప్రపంచానికి తెలియజెప్పిన తెలంగాణ దివిటీ మన కాళోజీ.తెలంగాణా యాస అనగానే ఓ ప్రత్యేక గౌరవం, ఓ గర్వం మనలో ఉప్పొంగిపోతుంది. ఈ యాసలో మాట్లాడితే మనమంతా ఒక్క బంధువుల చుట్టాలమైపోతామన్న అనుభూతి కలుగుతది. జానపదుల పాటల్లో తాళంలా, రైతు పొలాల్లో పిల్లగాలికి జెర్రున కదిలే వరిచేను వంగినట్టుగా లయబద్దంగా కదిలే అలలా, ఈ భాషలోని మాధుర్యం మన బతుకుదెరువులో మమేకమైపోయింది. తెలంగాణా భాష అనేది దూపతీర్చే చెరువు నీళ్ళు లెక్క. కష్టాల్లోనూ, సంతోషాల్లోనూ ఈయాసే మనకు తోడు. అమ్మ జోలపాటలలోని ఆప్యాయత, అన్నాచెల్లెల్ల అనుబంధంలో వినిపించే మమకారం అన్నీ మన భాష, యాసలోనే మధురంగా వినిపిస్తాయి.తెలంగాణా భాషలోని ప్రతి పదం మన బతుకుబాటను చెబుతుంది. రైతు గొంతులో ఈ భాష బతుకు బాటకి బాసటలా ఉంటుంది.తెలంగాణా భాషే మన వారసత్వ సంపద, తెలంగాణా యాసే మన సంస్కృతి.దీని వెనుక శతాబ్దాల చరిత్ర దాగి ఉన్నది.ఎంతో మంది కవుల శ్రమ, త్యాగం ఇప్పుడు మన యాసను, భాషను నిలబెట్టింది.పదే పదే వడగళ్ల వాన పడినా బలమైన మహావృక్షంలా ఎలా నిలబడుతుందో, అలా మన తెలంగాణా భాష ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని ఆటంకాలు అదిగమించి మార్పులు, మలుపులు చూసి కూడా బలంగా నిలబడ్డది.నేటి రోజుల్లో ఆంగ్లం, హిందీ, ఇతర భాషల ప్రభావం ఎక్కువైనా, మన తెలంగాణా భాష మాత్రం మన ఊరి బాటలో ఎప్పటికీ నిలిచిపోయే మట్టి ముద్దలా ఉంటుంది. ఈ భాషను ఈ యాసను వదిలిపెడితే అది తల్లిని వదిలినట్టే. తెలంగాణా భాషా దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశం ఇదే. మన భాషను మన గుండెల్లో దాచుకోవడం, మన పిల్లలకు నేర్పించడం, మన గర్వంగా నిలుపుకోవడం.మన మాటల్లోనూ, మన పాటల్లోనూ, మన కబుర్లలోనూ, ఈ భాష ముత్యాల హారంలా మెరిసిపోతుంది. ఒకసారి ఈ యాసలో గుండె విప్పి మాట్లాడితే, అది మనసుల్ని కలిపే బంగారు వంతెన అవుతుంది. అందుకే, తెలంగాణా భాషా దినోత్సవం అనేది మన సొంత మట్టి జాతరకు వెళ్లినట్టే, మన మూలాలు గుర్తుచేసుకున్నట్టే. మన తల్లి గుండె చప్పుడు విన్నట్టే.మన తెలంగాణా భాషను కాపాడుదాం, గౌరవిద్దాం, ఎప్పటికీ మనకు గర్వకారణంగా నిలుపుదాం.

బి.ప్రభాకర్ రెడ్డి,ప్రభుత్వ ఉపాధ్యాయుడు,
మహాదేవపూర్,
జయశంకర్ భూపాలపల్లి
7569975383



## ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా మానసిక రోగులు ఉన్నారా !

ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కన్న ఎక్కువగా, అనగా దాదాపు 12 శాతం ప్రజలు మానసిక ఆరోగ్య (మెంటల్ హెల్త్ డిసార్డర్స్) రుగ్మతలతో సతమతం అవుతున్నారని , దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతూ, పేదరికం పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. "ప్రపంచ ప్రస్తుత మానసిక ఆరోగ్యం (వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే)" అనే నివేదికతో పాటు "మానసిక ఆరోగ్య అట్లాస్ 2024(మెంటల్ హెల్త్ అట్లాస్ 2024)" అనే పేరుతో తాజాగా విడుదలైన నివేదికల రూపంలో పలు గంభీరమైన మానసిక ప్రజారోగ్య అంశాలు బయట పడ్డాయి. మానసిక అనారోగ్యాలకు ప్రధాన కారణాలుగా ఆందోళన (ఆంగ్జైటీ), నిరాశ (డిప్రెషన్) విష వలయంలో చిక్కిన అభాగ్యులు, ముఖ్యంగా యువత, మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని నివేదిక బహిర్గతం చేయడం కొంత కలవరానికి కారణం అవుతున్నది.

**ప్రమాదకరంగా మారుతున్న మానసిక రుగ్మతలు:**

నేడు అనేక ప్రపంచ దేశాలు మానసిక అనారోగ్యాలకు సరైన సమాధానంగా పలు పథకాలు, పాలసీలు, నిధుల కేటాయింపు చేయడం కొనసాగుతున్నాయి. అన్ని వయస్సుల ప్రజలు, ఆదాయ వర్గాలు, అన్ని దేశాలు, స్త్రీ పురుషులు కూడా మానసిక ఆరోగ్య రుగ్మతల వలలో చిక్కడం గమనించారు. రెండవ అతి పెద్ద దీర్ఘకాలిక ప్రజారోగ్య సమస్యగా మానసిక అనారోగ్య రుగ్మతలు అవతరించడం వల్ల మానవాళి శ్రేయస్సుకు భంగం కలగడం గమనించారు. నేటి డిజిటల్ యుగపు జనాభాకు మానసిక ఆరోగ్య సవాళ్లు రోజు రోజుకు పెరగడంతో సత్వరమే ప్రజారోగ్య పరిరక్షణకు పెట్టుబడులు పెంచడం వల్ల కుటుంబ పౌర సమాజ

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 9
సెప్టెంబర్ 2025

## పేదోళ్లకు ఆపన్న హస్తం రాజు నాయక్



**గోదావరిఖని సెప్టెంబర్ 08 (నినాదం):** బామల నాయక్ తండా గ్రామానికి చెందిన పద్మ తన 2 కిడ్నీలు పాడై ఆస్పత్రి పాలైంది విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్ గారు కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రి వారితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలనికోరడం జరిగింది. చికిత్స పొందుతున్న పద్మను మాజీ సర్పంచ్ దంపతులు లక్ష్మి రాజునాయక్ పరామర్శించి తన వంతు సహాయంగా 10,000/-రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తనతో పాటు మూడు రమేష్, భూక్యా రాజేష్, మాజీ వార్డ్ సభ్యుడు పాల్గొన్నారు.


## ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే వివరాలు తెలపండి



**కాగజ్ నగర్ నినాదం :** రానున్న లోకల్ బాడీ ఎన్నికలపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి విడుదల చేసిన ఎంపీ టీసీ జెడ్పిటిసి ఎన్నికల షెడ్యూల్ మేరకు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంలో భాగంగా కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యా లయం లో కోట ప్రసాద్ ఎంపిడీఓ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఓటరు జాబితాలో పో లింగ్ కేంద్రాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలు ప వలసినదిగా కోరడమై నది. అభ్యం తరాలు వివరాలు లేలుపు తేది. 09-09-2025 రోజు పరిష్కరించి తుది జాబితా తేది. 10-09-2025 రోజు ప్రదర్శించడం జరిగుతుందని అన్నారు.

## ఆలూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**-ప్రజావాణిలో ఫిర్యాదు గ్రామ బీజేపీ నాయకులు.**
**-ఆలూరు, దుద్దాగు బీటీ రోడ్డును త్వరగా పూర్తి చేయాలి.**
**-ఆర్ అండ్ బి సీఈ మోహన్ నాయక్ కు వినతి.**



**చేవెళ్ల సెప్టెంబర్ 08( నినాదం):-** ఆలూరు కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి ఆలూరు మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆలూరు గ్రామంలో 12 వేల జనాభా ఉందని, 6000 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఆలూరు గ్రామం మండల ఏర్పాటుకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని తెలిపారు.కావున ఆలూరు గ్రామాన్ని అంతారం, తలారం, తంగడపల్లి, దుద్దాగు, దేవరంపల్లి, ఘనపూర్, ఖానాపూర్, మడికట్టు, నౌలాయపల్లి, మిర్జాగూడ, హస్తేపురం గ్రామాలతో కలిపి మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.అదే విధంగా ఆలూరు గెట్ నుంచి దుద్దాగు గేటు వరకు బీటీ రోడ్డు ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2012లో మంజూరు చేసిందని, ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి సీఈ మోహన్ నాయక్ కు వారు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు కుమ్మరి కృష్ణ, మధు మోహన్ రెడ్డి, కమ్మరి మోహన్, మురళీధర్ రావు, యాదగిరి, పరిగి మాణిక్యం, కొండకల కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా బస్వా లక్ష్మీనర్సయ్య

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):**
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన బస్వా లక్ష్మీనర్సయ్య నియమితులయ్యారు. నిజామాబాద్ నగరానికి చెందిన బస్వా లక్ష్మీనర్సయ్య గతంలో నిజామాబాద్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. బస్వా లక్ష్మీనర్సయ్య తనను కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయానికి పంటల సాగుకు ప్రసిద్ధి చెందిన ఇందూర్ జిల్లాకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్ష పదవిని కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## దిగుమతుల సుంకాన్ని రద్దుచేసి రైతులకు ఉరి బిగిస్తున్న మోడీ ప్రభుత్వం



**ఖమ్మం,సెప్టెంబర్ 8 (నినాదం):** దిగుమతులు సుంకాన్ని 11 శాతం శాతం తగ్గించి మోడీ ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి ఉరిబిగుస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపణ,చేశారు సోమవారం వెంకటాయపాలెం గ్రామంలో శ్రీరామనేని కృష్ణ మోహన్,అధ్యక్షుతన జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు యూరియా కొరతతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న రైతులకు సంపూర్ణంగా యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారి,విమర్శించారు ప్రభుత్వం మార్కెఫేఢే,ద్వారా పెసరా ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయటం వల్ల పెసరధాన్యం రైతులుదళారీల చేతులో బలి,గావటమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పెసరధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రైతు సంఘం జిల్లా నాయకులు శాఖమూరి శ్రీనివాసరావు దెబ్బల వెంగళరావు, బానోత్ సోమల ఎడ్లపల్లి శివరామ సరేకృష్ణ బానోతు రంగా శ్రీరాము నేని కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడటమే రామకృష్ణకు అర్పించే నివాళులు

**-సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్08(నినాదం):** ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగా విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలు మోపితే వాటికి వ్యతిరేకంగా సిపిఐ(ఎం) పార్టీ ఇతర వామపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఉద్యమం నిర్వహిస్తే ఆ పోరాటంలో అశువులు బాసిన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ మరణించి నేటికి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆయన వర్ధంతి సభను ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలో సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నేడు భారతదేశం అమెరికా సామ్రాజ్యవాద చెప్పు చేతల్లో నడుస్తూ ట్రంపు అడుగులకు మడుగులొత్తుతున్న ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించడమే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని, అది మాత్రమే సత్తెనపల్లి రామకృష్ణ కు మనం అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. సత్తెనపల్లి రామకృష్ణ విద్యుత్ పోరాటంలో మరణించడం మనందరికీ బాధాకరమైనప్పటికీ, ఆయన మరణం చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. సత్తెనపల్లి రామకృష్ణకు పేద ప్రజలు అంటే అమితమైన ప్రేమ అని వారికోసం ఏమైనా చేసేవాడని, పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంగా పెట్టుకుని తన ప్రాణాన్ని తృణప్రాయంగా ఉద్యమానికి అంకితం ఇచ్చాడని కొనియాడారు. అలాంటి అమరుల త్యాగం వృధా కాదని వారి స్ఫూర్తితో భవిష్యత్తులో మరెన్నో ఉద్యమాలు చేపడుతామని వారన్నారు. ఆనాడు జరిగిన విద్యుత్ పోరాటంతోనే నేటి వరకు విద్యుత్ ఛార్జీలు పెరగకుండా ఆపగలగామని అది పోరాటాలకున్న గొప్పతనం అని, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని వారు చెప్పారు. విద్యుత్ అనేది ప్రజల నిత్యవసర సరుకుఅని అవి పెరిగితే మిగతా అన్ని వస్తువులపై ముఖ్యంగా పేద ప్రజలపై అనేక భారాలు పడతాయని అన్నారు. పెట్టుబడిదారుల స్వలాభం కోసమే ఇలాంటి సంస్కరణలు తీసుకొస్తున్నారు అని విమర్శించారు. ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, ఎంఏ జబ్బర్, పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, భూక్య శ్రీనివాసరావు, ఎస్ కెమెరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల మీరా, డివిజన్ నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, పోతురాజు వెంకటి, జట్ల ఆనందరావు, తోట నాగరాజు, తిప్పర్తి నరసింహారావు, వంగూరి రమ, పందుల నాగమణి, దంతాల నరసింహారావు, కారుమంచి పవన్, కుర్రి వెంకటస్వామి, గొర్రె ముచ్చు నాగేశ్వరరావు, సత్తనపల్లి శ్రీను, వడ్డేపల్లి నరేంద్ర, సత్తనపల్లి రామకృష్ణ తల్లి యశోదమ్మ, భార్య మంగ, కుమార్తె రమ్య, సత్తెనపల్లి రాము, స్థానిక నాయకులు యలమద్ది నారాయణరావు, బొగ్గారపు పాపారావు, తుమ్మలపల్లి నాగరత్నమ్మ, పెద్ది నాగయ్య, వేదగిరి మురహరి, మాచర్ల గోపాల్, తాత తిలక్ నాథ్, నర్వనేని పురుషోత్తమరావు, తదితరులు పాల్గొన్నారు.

**-విజయవంతంగా ముగిసిన రక్తదాన శిబిరం...**

ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి రామకృష్ణ 25 వర్ధంతి సందర్భంగా చేపట్టిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, 50 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు రక్తదానం చేశారని మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగాలు గా ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.బాలవి, కొల్లి అనుదీప్ పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈరోజు సేకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈరోజు రక్తదానం చేసిన వారిలో సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, టూ టౌన్ కార్యదర్శి, బోడపట్ల సుదర్శన్ ల తో పాటు హవేలీ పరిధిలో ఉన్న యూత్ నాయకులు, విద్యార్థులు ఉన్నారు. వారందరికీ ఖానాపురం హవేలీ కమిటీ తరఫున అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ రక్తదాన సేకరణకు సహకరించిన రుధిర బ్లడ్ బ్యాంక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొని మాకు రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు మరియు సిపిఎం పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.

## మద్యం తాగి డ్రైవ్ చేయకండి ప్రమాదాలకు గురికాకండి



**వైరా సెప్టెంబర్ 8 (నినాదం).** మద్యం తాగి వాహనాలు నడపకండి ప్రమాదాలకు గురికాకండి అని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. సోమవారం వైరా పోలీస్ స్టేషన్ నందు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి ఎస్ఐ రామారావు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆ ప్రమాదాల వల్ల ఎంత నష్టం జరుగుతోందో ఒకసారి ఆలోచించండి,ఏదైనా జరిగితే మీ కుటుంబం ఎలాంటి నష్టపోతాదో అదే విధంగా ప్రమాదంలో ఎదుటి వారికి కూడా ఏదైనా జరిగితే వారి కుటుంబం ఎంత నష్టపోతుందో ఆలోచించాలి,మద్యం తాగి డ్రైవ్ చేయొద్దు అని ఆయన వారికి సూచించారు, ఇటీవల కాలంలో మద్యం మత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని జరిమానా చెల్లించే విధంగా లోకదాలతో పరిష్కరించుకునేందుకు మధిర పంపించడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు తోలేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జాగ్రత్తలు లేకపోతే జరిగే ప్రమాదాల వల్ల మనం ఎంతో నష్టపోతామని ఎస్సై రామారావు తెలిపారు.

## ఇల్లందు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లి బాబు యాదవ్



**ఖమ్మం, సెప్టెంబర్ 8 (నినాదం).** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మ దిన%శీ% ను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులుతో భారీ ఎత్తున ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ఎమ్మెల్యేకు, సతీమణి లక్ష్మి కి శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, ఎమ్మెల్యే గారు అందుబాటులో లేనప్పుడు సోదర భావంతో లక్ష్మీ గారు మాకు అన్నదండలుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, సేలం పుల్లయ్య బాధావత్ నాగరాజు గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేటలో ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



**దమ్మపేట, సెప్టెంబర్ 8(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో కొమరం భీం ప్రాంగణం నందు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ముందుగా కొమరం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ లంబాడీలు ఎస్టీలు కాదని 1976 సంవత్సరంలో కేవలం విద్య కోసం మాత్రమే ఐదు సంవత్సరాల ప్రాతిపదికన కలపడం జరిగిందని అంతేగాని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కాదని అన్నారు. జాతి ప్రయోజనాల కోసం ఆదివాసి ప్రజాప్రతినిధులు సుప్రీంకోర్టులో కేసు వేసిన మాజీ ఎంపీ సోయం బాబురావుని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని లంబాడిలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించాలని బ్లాక్మెయిల్ చేయాలని చూస్తే ఆదివాసి సమాజం ఊరుకోదని హెచ్చరించారు. లంబాడీలకు ఎలాంటి చట్టబద్ధత లేదని ఎస్టి జాబితాలో కొనసాగుతూ ఆదివాసి రిజర్వేషన్లను అక్రమంగా అనుభవిస్తున్నారని అన్నారు, ఆదివాసీలకు అందాల్సిన రిజర్వేషన్లను చోరీ చేస్తూ ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని, లంబాడీ నాయకుల్లారా ఖబడ్దార్ మా జోలికొస్తే మీ తాటతీస్తాం అంటు ఫైర్ అయ్యారు. మీకు చట్టబద్ధత ఉంటే సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టాలి అంతేగాని మా నాయకులపై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి, పాయం దుర్గారావు, బండారి సూర్యనారాయణ, సున్నం శ్రీను, కారం రత్నా కుమారి, సంగా కృష్ణ, పూనేం వెంకటస్వామి, యట్ల శివ, మంగారావు, వాసం వెంకటేశ్వర్లు, సోయం రామూర్తి, మడకం వీర్రాజు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో మాజీ మంత్రి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం) :** వనపర్తి మండలం, మెంటేపల్లి గ్రామానికి చెందిన రాచాల లీల సంతోష్ రెడ్డి కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకకు సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వ దించారు.అనంతరం వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో సయ్యద్ సలీం క్వాద్రి కుమార్తె మొహమ్మద్ సల్మాన్ ఖాన్ ఆష్రఫి వివాహ వేడుకలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షుడు కేమాణిక్యం, చిట్యాల రాము, రామకృష్ణ, శీను, వెంకట్ సాగర్, ప్రత్యూష్ గౌడ్, ప్రకాష్, చంద్రమోహన్,బండలయ్య, మధు, హరి, శంకర్, కిరణ్ రెడ్డి, సోలిపూర్ మోహన్, శేఖర్, గట్టు యాదవ్, నరసింహ, స్టార్ రహీం, వజ్రాల రమేష్ పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయంలో ఘనంగా జిల్లా నేత హరీష్ చంద్ర జన్మదిన వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 08(నినాదం):**
టిడిపి జిల్లా నాయకులు హరీష్ చంద్ర జన్మదిన వేడుకలు ను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి అడహక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా ముందుగా కార్యాలయంలోని అన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచారు, టీడీపీ జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వయంగా చరవాణి ద్వారా హరీష్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి పుట్టినరోజు సందర్భంగా కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మంద వెంకటనారాయణ,పారిస్ వెంకన్న, మహిళ నాయకురాలు రాజ రాజేశ్వరి, మందపల్లి రజిని, చింతనిప్పు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, ఓర్సు కృష్ణ, మీగడ రామారావు, నాగండ్ల లక్ష్మణ్, నున్న నవీన్, కన్నెటి పృథ్వీ, బోడపూడి రవి, మన్నే శ్రీనివాసరావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం ఎందుకు?

**-మండిపడ్డ సీనియర్ నేత గుండ్ల మహేందర్ రెడ్డి**



**పటాన్ చెరు సెప్టెంబర్ 8 (నినాదం):**
బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయవలసిన సిసి కెమెరాల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గత రెండు సంవత్సరాల క్రితమే సిసి కెమెరాల కోసం ఇరవై అయిదు లక్షల రూపాయలు మున్సిపల్ నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. ఇప్పటికే బొల్లారం పోలీసు స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నిధులు విడుదల చేయకపోవడం వల్ల వాటికి ఇంటర్నెట్ సదుపాయం లేకుండా పోయిందని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే నిధులు విడుదల ఆలస్యం అవుతోందని ఆయన మున్సిపల్ అధికారుల తీరుపై మహేందర్ రెడ్డి మండిపడ్డారు. కమీషనర్లు మారుతున్నారు తప్ప వారి పనితీరు మారడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నా, పోలీసులు త్వరితగతిన కేసులు పరిష్కారం చేయాలన్నా సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వదిలి తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఐదు రూపాయలకు భోజనం క్యాంటీన్ ప్రజల పరం చేయాలి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నినాదం) :** హైదరాబాద్, మహబూబ్ నగర్ తరహాలో నాగర్ కర్నూల్ లో కూడా 5/- ల భోజనం క్యాంటీన్ ను ప్రజలపరం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా బిఎస్పి. నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ కొత్తపల్లి కుమార్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, జిల్లా ఇంచా ర్జీ కళ్యాణ్, రాష్ట్ర మాజీ ఈసీ మెంబర్ పృధ్వీరాజ్ లు మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ లో ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంఎల్సీ మాజీ ఎమ్మెల్యేకు జరుగుతున్న మాటల వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించారు. పార్టీలకు అతీతంగా ఆధిపత్య కులాల నాయకులు అంతా ఒక్కటేనని విమర్శించారు.